COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేది : 7 సెప్టెంబర్, 2021.

**విద్యుత్ ట్రూ అప్ ఛార్జీల భారాలకు వ్యతిరేకంగా**
**ఆందోళనా కార్యక్రమాలకు సిపిఐ(యం) పిలుపు**

2014-15 సంవత్సరాల నుండి 2018-19 సంవత్సరం వరకు వినియోగించుకున్న విద్యుత్‌పై నేడు 3699 కోట్ల రూపాయల ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ప్రజలపై వేస్తూ విద్యుత్ రెగ్యులేటరీ కమిషన్ నిర్ణయం తీసుకుంది. ఇప్పటికే బిల్లులు జారీ చేశారు. కరోనా కష్టాల్లో ఉన్న ప్రజలు ఒక వైపు పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, ఇతర నిత్యావసర వస్తువుల ధరలు, పన్నుల పెరిగిపోయి సతమతమవుతున్నారు. కేంద్ర విద్యుత్ చట్ట సవరణల నేపథ్యంలో అదనంగా ట్రూ అప్ ఛార్జీల భారం మోపడం సరైందిగాదు. ట్రూ అప్ ఛార్జీల భారాన్ని ఉపసంహరించాలని, ఆ వ్యయాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలు జరపాలని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ పిలుపు నిస్తున్నది. ఈ నిరసన కార్యక్రమాల్ని జయప్రదం చేయాలని ప్రజలకు పార్టీ విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి